25-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - మీ ద్వారం వద్దకు ఎవరు వచ్చినా, వారికి ఎంతో కొంత జ్ఞాన ధనాన్ని ఇవ్వాలి, మొదట ఫార్మ్ ను నింపించండి, ఆ తర్వాత ఇద్దరు తండ్రుల పరిచయాన్ని ఇవ్వండి"

ప్రశ్న:- ఇంద్రజాలికుడైన తండ్రి యొక్క ఇంద్రజాలము ఏమిటి?

జవాబు:- ఇంద్రజాలికుడైన తండ్రి యొక్క ఇంద్రజాలాన్ని చూడండి - ఇంత ఉన్నతమైన తండ్రి అంటారు, నేను మీ సేవలో వచ్చాను, నేను మీకు కొడుకుగా కూడా అవుతాను, పిల్లలైన మీరు ఎప్పుడైతే నాపై బలిహారమవుతారో, అప్పుడు నేను 21 జన్మల కొరకు మీపై బలిహారమవుతాను. ఇవి కూడా అద్భుతమైన విషయాలు. తండ్రి ఎంత ప్రేమగా మీకు చదువును చదివిస్తారు. మీ మనోకామనలన్నింటినీ పూర్తి చేస్తారు. మీ నుండి ఫీజు మొదలైనవేవీ తీసుకోరు. వారిని యుక్తిపరుడు అని అంటారు.

పాట:- ఎవరైతే ప్రియమైనవారితో ఉంటారో... (జో పియా కే సాథ్ హై...)

ఓం శాంతి. ప్రియమైనవారు మరియు వర్షము. ఎవరైతే ప్రియమైనవారితో ఉంటారో వారి కొరకు వర్షం కురుస్తుంది. ఏ రకమైన వర్షము? దీనిని జ్ఞాన వర్షము అని అంటారు. జ్ఞాన వర్షాన్ని ఎవరు కురిపిస్తారు? జ్ఞాన సాగరుడు. ఇప్పుడు ఈ పాటను ఎవరైతే పాడారో లేక తయారుచేసారో వారికైతే ఏమీ తెలియదు. మీరు భాగ్యపు జ్ఞాన సితారలు. మీరు జ్ఞానసాగరుని పిల్లలుగా అయ్యారు అందుకే మిమ్మల్ని జ్ఞాన సితారలు అని అంటారు. మీరు తండ్రి నుండి జ్ఞానాన్ని తీసుకుంటున్నారు. జ్ఞానానికి ఎల్లప్పుడూ లక్ష్యము-ఉద్దేశ్యము ఉంటుంది. ప్రాప్తికి ఏదో ఒక మార్గం లభిస్తుంది. అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వాన్ని తీసుకోవాలి అని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. వారు పారలౌకిక తండ్రి, మీ వద్దకు ఎప్పుడైనా, ఎవరైనా క్రొత్త జిజ్ఞాసువులు వస్తే, వారు ఫార్మ్ నింపడానికి భయపడతారు. అప్పుడు వారికి అర్థం చేయించాలి ఎందుకంటే ఎంతైనా వారు మీ వద్దకు వచ్చారంటే పాపం వారికి ఎంతో కొంత లభించాలి. చాలా పేదవారిగా ఉన్నారు. మీ వద్ద అథారిటీ ఉంది. అయితే, నంబరువారుగా కొందరు ఫుల్ పాస్ అవుతారు, కొందరు తక్కువగా పాస్ అవుతారు. మన వద్ద ఎన్నో జ్ఞాన రత్నాలు ఉన్నాయి అన్న నషా అయితే ఉంది. జ్ఞానసాగరుడు ఏదో మహల్ లోనైతే ఉండరు, గుడిసెలో ఉంటారు. గుడిసెలో ఉండడానికి ఇష్టపడతారు. మేము ఫార్మ్ నింపము అని ఎప్పుడైనా ఎవరైనా అంటే, వారికి చెప్పండి - అచ్ఛా, మీ పేరైతే రాస్తారు కదా, ఫలానావారు వచ్చారు అని మేము పెద్ద అక్కయ్యకు చూపిస్తాము. ఏదో ఒకటి అర్థం చేసుకునేందుకే మీరు వచ్చారు. అచ్ఛా, మీ పేరు రాయండి. లౌకిక తండ్రి పేరును కూడా రాయవలసి ఉంటుంది, ఆ తర్వాత - ఇద్దరు తండ్రులు ఉన్నారని, ఒకరు లౌకిక తండ్రి, ఇంకొకరు పారలౌకిక పరమపిత పరమాత్మ అని అర్థం చేయించాలి. తండ్రి అని అంటున్నప్పుడు మరి వారి పేరునైతే రాయండి. పరమపిత అని అంటున్నారంటే వారు అందరికీ తండ్రి. ప్రతి ఒక్కరికీ లౌకిక తండ్రి మరియు పారలౌకిక తండ్రి ఉంటారు. భక్తి మార్గంలో ఇద్దరు తండ్రులూ ఉన్నారు. సత్య-త్రేతాయుగాలలో లౌకిక తండ్రి ఉన్నారు, పారలౌకిక తండ్రి పేరును కూడా తలచుకోరు. ఈ విషయాలు పిల్లలైన మీరు అర్థం చేసుకుని, ఆ తర్వాత అర్థం చేయించాలి. ఎంత సహజమైన విషయాలు అర్థం చేయించడం జరుగుతుంది. ఎవరినైతే గాడ్ ఫాదర్ అని అంటారో, వారు పరలోకంలో నివసించేవారు. తప్పకుండా సత్య-త్రేతాయుగాలలో పారలౌకిక తండ్రిని తలచుకోరు అని బుద్ధిలోకి వస్తుంది. ఇక్కడైతే అందరూ తలచుకుంటారు. కావున ఏమని అర్థం చేయించాలంటే - లౌకిక తండ్రి పేరును రాసారు, ఇప్పుడు పారలౌకిక తండ్రి పేరును రాయండి. జీవాత్మలందరూ ఆ పారలౌకిక పరమపితను తలచుకుంటారు. వారు ఒక్కరే. ఏ విధంగా ఆత్మ నిరాకారమైనదో, అలాగే వారు కూడా నిరాకారమైనవారు. వారికి సూక్ష్మ లేక స్థూల శరీరమేమీ లేదు. వారిని సర్వవ్యాపి అనైతే అనలేరు. లౌకిక తండ్రిని కూడా ఎప్పుడూ సర్వవ్యాపి అని అనలేరు. సర్వవ్యాపి అని అనడం వలన వారసత్వం ఏమైనా లభించగలదా? మరి పారలౌకిక తండ్రిని సర్వవ్యాపి అని ఎందుకు అంటారు? పారలౌకిక తండ్రిని అందరూ ఇంతగా తలచుకుంటున్నారంటే తప్పకుండా వారి నుండి కూడా వారసత్వం లభించాలి. రచనకు రచయిత నుండి వారసత్వము కావాలి కదా. ఇటువంటి కొత్త-కొత్త విషయాలను అర్థం చేయించడంతో వెంటనే అర్థం చేసుకుంటారు. ఆ తండ్రి నుండి వారసత్వాన్ని పొందే యుక్తిని చెప్పడం జరుగుతుంది అని మీరు అనుభవంతో చెప్తారు. ఆ తండ్రి స్వర్గ రచయిత. మీకు తెలుసు - భారత్ ఒకప్పుడు జీవన్ముక్తిగా ఉండేది, ఇప్పుడు జీవనబంధనంలో ఉంది. దుఃఖం నుండి

విముక్తులుగా చేసేవారు తండ్రియే.

త్రిమూర్తుల సహితంగా ఉన్న ఈ లక్ష్మీనారాయణుల చిత్రం చాలా బాగుంది. ఇది ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలి. దీనిపై అర్థం చేయించండి - ఈ లక్ష్మీనారాయణులు తప్పకుండా భారత్ యొక్క ఆది సనాతన దేవీ-దేవతలుగా ఉండేవారు, సత్యయుగానికి అధిపతులుగా ఉండేవారు అని. స్వర్గ వారసత్వాన్ని తప్పకుండా స్వర్గ రచయిత అయిన పారలౌకిక తండ్రే ఇవ్వగలుగుతారు. ఎవరైనా ఫార్మ్ నింపకపోయినా కానీ ఈ విషయాన్ని రాయించడమైతే సహజము. ఇద్దరు తండ్రులు ఉంటారు, ఇద్దరి నుండీ వారసత్వం లభిస్తుంది. లక్ష్మీ-నారాయణులు లేక వారి పిల్లలు మొదలైనవారి జీవిత కథ అయితే లేదు. శ్రీకృష్ణుడిని బుట్టలో తీసుకువెళ్ళారని, ఇలా జరిగింది అని వారి గురించి చెప్తారు. అచ్ఛా, ఈ లక్ష్మీ-నారాయణులకు రాజ్యం ఎక్కడి నుండి లభించింది? తప్పకుండా ఆది సనాతన దేవీ-దేవతల రాజ్యము ఉండేది, అందులో మొదటి నంబరులో లక్ష్మీ-నారాయణులు ఉన్నారు. వారికి ఈ స్వర్గ వారసత్వాన్ని ఎవరు ఇచ్చారు? ఈ ప్రజాపిత బ్రహ్మా కూడా కూర్చున్నారు, వారసత్వమైన లక్ష్మీనారాయణులు ఎదురుగా నిలబడి ఉన్నారు. ఆ తర్వాత వృక్షము దగ్గరకు తీసుకురండి. ఇక్కడ రాజయోగ తపస్యను చేస్తున్నారు. దీని ద్వారా వీరు లక్ష్మీ-నారాయణులుగా అవుతారు. ఇది అర్థం చేయించడం ఎంత సహజము. లక్ష్మీ-నారాయణుల భక్తులకు అర్థం చేయించడం చాలా సహజము. ఇప్పుడు లోపలికి ఎవరైనా వస్తే వారికి ఎంతో కొంత శిక్షణను తప్పకుండా ఇవ్వవలసి ఉంటుంది. మీ ద్వారా ఈ వేశ్యలు, ఆదివాసి స్త్రీలు మొదలైనవారి ఉద్ధరణ కూడా జరగాలి. కానీ మీలో ఇప్పుడు అంతటి శక్తి లేదు. బాబా అర్థం చేయించారు - మీరు మీ పతికి కూడా భూ-భూ చేస్తూ ఉండండి. పత్ని ఆమె పతిని ఈ విధంగా అడుగవచ్చు - మీరు మీ లౌకిక తండ్రి పేరు చెప్పండి. అచ్ఛా, పారలౌకిక తండ్రి పేరును చెప్పండి? ఎవరినైతే మీరు ఘడియ-ఘడియ ప్రతి జన్మలోనూ తలచుకుంటారో, తప్పకుండా వారి నుండి కాస్త ఎక్కువగా లభిస్తుంది. లక్ష్మీ-నారాయణులను తలచుకోవడం వలన ఏమీ లభించదు.

తండ్రి వచ్చి మీకు ఎంతగా సేవను చేస్తారు. అడగకుండానే మిమ్మల్ని చదివిస్తారు. వారంటారు - రండి, మిమ్మల్ని స్వర్గంలోకి తీసుకువెళ్తాను. అన్ని మనోకామనలను పూర్తి చేస్తారు. నర-నారాయణుల చిత్రం కూడా ఉంది కదా. లక్ష్మీకి పూజ జరుగుతుంది. లక్ష్మి నుండి సంపద లభిస్తుంది అని భావిస్తారు. ఇవన్నీ భక్తి మార్గపు విషయాలు. లక్ష్మి (స్త్రీ) ధనం ఎక్కడి నుండి తీసుకువస్తారు? ఆమెకు తప్పకుండా పతి నుండి లభిస్తుంది. పూజారులకు ఇవేవీ తెలియవు. పిల్లలైన మీరు అర్థం చేయించవలసి ఉంటుంది. ఇంతకుముందు మనం ఏమి చేసేవారము అనేది మీరు ఇప్పుడు అర్థం చేసుకుంటారు. ఏమీ అర్థం చేసుకునేవారు కాదు. ఇప్పుడు మంచి రీతిలో తెలుసుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి జరిగినప్పుడు తెల్లవారుజామున వారికి పాలు త్రాగిస్తారు, ఊయల ఊపుతారు మళ్ళీ రాత్రికి పూరీ-పాయసము మొదలైనవి తినిపిస్తారు. ఇంతలోనే పూరీ-పాయసము తినే అంతటి వాడైపోయాడా! ఇవి కూడా అర్థం చేసుకునే విషయాలు కదా. మీకు తెలుసు ఈ రాధాకృష్ణులే మళ్ళీ లక్ష్మీ-నారాయణులుగా అవుతారు. శివబాబా వీరికి ఈ పదవిని ఇప్పిస్తారు. శివునికి ఎప్పుడూ పూరీ-పాయసము మొదలైనవి తినిపించరు. వారికి కేవలం పాలను అర్పిస్తారు. ఇప్పుడు శివబాబా అయితే నిరాకారుడు, ఎవరికైతే నామ-రూపాలు లేవో, వారికి పాలు మొదలైనవి అర్పించడం అంటే అర్థమేమిటి? వారికేమీ తినిపించరు. నిరాకారుడు కదా, శ్రీకృష్ణునికైతే రొట్టె మొదలైనవి తినేందుకు నోరు ఉంది. శివునికి ఏమీ అర్పించరు. శంకరునికి అర్పిస్తారు, శివునికి కాదు. శంకరునికి ఎంతైనా ఆకార రూపము ఉంది కదా. ఇరువురూ ఒక్కరే అవ్వలేరు. బాబా ఇప్పుడు ఎంతటి జ్ఞానాన్ని ఇస్తారు. ఇవి ఎంత గుప్తమైన విషయాలు.

గోపికలైన మీరు శివబాబాకు చెందినవారు. శివుడిని బాలుడు అని కూడా అంటారు. మీరు శివుడిని కొడుకుగా ఎందుకు చేసుకున్నారు? అని కూడా శివబాబా అడుగుతారు. వారసత్వాన్ని కొడుకుకు ఇవ్వడం జరుగుతుంది. మొదట మీరు ఎప్పుడైతే బలిహారమవుతారో అప్పుడే శివబాబా బలిహారమవుతారు. తండ్రి పిల్లలపై బలిహారమవుతారు కానీ వారంటారు - మొదట మీరు బలిహారమవ్వాలి, అప్పుడు నేను బలిహారమవుతాను. బలిహారమవ్వడము అనగా వారిని మీ కొడుకుగా చేసుకోవడము, వారికి పాలన చేయడము. ఇవి ఎంత అద్భుతమైన విషయాలు! మాతలు ఉన్నారు కదా. పురుషులు కూడా శివ బాలుడిని తమ వారసునిగా చేసుకుంటారు. శివబాబాను ఇంద్రజాలికుడు అని అంటారు కదా. లక్ష్మీ-నారాయణులు ఇంద్రజాలికులు కారు. ఇవి చాలా గుప్తమైన విషయాలు. ఎవరో అరుదుగా అర్థం చేసుకోగలుగుతారు. ప్రాక్టికల్ గా కూడా తెలియజేస్తారు. పిల్లలైన మీరు అనుభవజ్ఞులు, బాబా సాక్షాత్కారాన్ని పొందారు, మమ్మా ఏ సాక్షాత్కారాన్ని పొందలేదు అయినా కానీ మమ్మా అందరికన్నా ముందుకు వెళ్ళారు. అందరికీ సాక్షాత్కారాలైతే జరగవు. అలా ఎందరికో సాక్షాత్కారాలు జరిగాయి, వారు ఈ రోజు లేరు. సాక్షాత్కారాలతో ఎటువంటి

సంబంధము లేదు. ఇవి ధారణ చేయవలసిన మరియు చేయించవలసిన మధురమైన విషయాలు. ఇంద్రజాలికుడు యుక్తిపరుడు కదా. ఇంద్రజాలికులు చాలా చురుకుగా ఉంటారు. నారింజలను తీసి చూపిస్తారు, తలను కట్ చేసి మళ్ళీ అతికించేస్తారు. ఇంతకుముందు చాలా ఇంద్రజాలాలు చూపించేవారు.

బాబా మహిమనే గాయనం చేయబడుతుంది అని ఇప్పుడు పిల్లలు తెలుసుకున్నారు. మీ లీల అపారమైనది, మీ గతి-మతి అతీతమైనది. తండ్రి ఎంతగా శ్రీమతాన్ని ఇస్తారు. శ్రీమతం ద్వారా మిమ్మల్ని శ్రేష్ఠ దేవతలుగా తయారుచేస్తున్నారు. శ్రీ శ్రీ అని నిరాకారుడైన శివబాబానే అంటారు. లక్ష్మి-నారాయణులను ఈ విధంగా శ్రేష్ఠంగా ఎవరు తయారుచేసారు? తప్పకుండా వారికన్నా శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా ఉండి ఉంటారు. మనుష్యుల నుండి దేవతలుగా ఎలా తయారుచేయాలి అన్న విద్యను మనము బాబా ద్వారా నేర్చుకుంటాము. ఇప్పుడు సీతలైన మీరందరూ రావణుడి జైలులో ఉన్నారు, శోకవాటికలో దుఃఖాన్ని అనుభవిస్తున్నారు. రామరాజ్యంలో ఎప్పుడూ శోకము ఉండనే ఉండదు. కావున ఎవరి నుండైతే వారసత్వం లభిస్తుందో వారిని స్మృతి చేయాలి కదా. నేను ఆత్మను అన్నది కూడా ఒప్పుకుంటారు. వారిని అడగండి - మీ లౌకిక తండ్రి పేరేమిటి? పారలౌకిక తండ్రి పేరేమిటి? తండ్రిని సర్వవ్యాపి అనైతే అనరు. తండ్రి అనగా వారసత్వము. అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వము లభిస్తుంది. ఇప్పుడు దానిని రావణుడు దోచుకున్నాడు అందుకే మాయను జయిస్తే జగత్తును జయించినట్లు అని అంటారు. మాయపై విజయాన్ని పొందాలి. మనస్సు అయితే తుఫాను వంటి గుర్రము. ఎంతగానో పెంటాడేందుకు ప్రయత్నిస్తుంది. బాబా ఇప్పుడు మీ బుద్ధి తాళాన్ని తెరిచారు. మీరు తప్పొప్పులను అర్థం చేసుకోగలరు. ఇప్పుడు ఈ ప్రపంచం మారుతుందని మీరు అర్థం చేయించవచ్చు. మహాభారీ యుద్ధము తప్పకుండా జరుగనున్నది, అందులో అందరూ వినాశనమవుతారు. యాదవులు ముసలాల ద్వారా తమ యాదవ కులాన్ని వినాశనం చేసుకుంటారు. పాండవ కులం యొక్క విజయము జరుగనున్నది. కానీ ఐదుగురు పాండవులు మిగిలారని, వారు కూడా పర్వతాలపై కరిగి మరణించారని చూపించారు. మరి ఏమి జరిగింది? ఏమీ జరగలేదు. రాజయోగాన్ని నేర్పించారు కాబట్టి కొందరైనా మిగిలి ఉంటారు. ప్రళయమేమైనా జరుగుతుందా. ఈ విషయాలన్నీ మీకు ఇప్పుడు తెలుసు. శ్రీకృష్ణుడు సముద్రంలో ఆకుపై వచ్చినట్లుగా చూపిస్తారు. శ్రీకృష్ణుడైతే గర్భ మహల్ లోకి వస్తారు. గర్భ జైలులో దుఃఖము కలుగుతుంది. సాగరము గర్భ మహల్ వంటిది. ఎంతో విశ్రాంతిగా కూర్చొని ఉంటారు. జన్మజన్మలుగా ఈ గీత జ్ఞానము, భాగవతము మొదలైనవాటిని వింటూ వచ్చారు, భక్తి మార్గపు ఎదురుదెబ్బలు తింటూ వచ్చారు, ఇప్పుడు తండ్రి మిమ్మల్ని ఒక్క సెకెండులో స్వర్గాధిపతులుగా తయారుచేస్తారు. దీనిని విధి అని అంటారు, కానీ ఏది విధి? విధి అని డ్రామా గురించి అంటారు. ఇది తయారై-తయారవుతున్న డ్రామా కదా. మనుష్యులు కేవలం విధి రాత అని అంటూ ఉంటారు, ఏమీ అర్థం చేసుకోరు. కావున ఎవరైనా వచ్చినప్పుడు మొట్టమొదట ఇది చెప్పండి - ఇద్దరు తండ్రులు ఉన్నారు. పారలౌకిక తండ్రి స్వర్గ రచయిత. వారు స్వర్గ వారసత్వాన్ని ఇచ్చారు. నేటికి 5 వేల సంవత్సరాల క్రితం స్వర్గముండేది. ఇప్పుడిది నరకము, మళ్ళీ మీరు వారసత్వాన్ని తీసుకోవచ్చు. మేము కూడా అనంతమైన తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఏ విధంగా ఇబ్రహీమ్, బుద్ధుడు మొదలైనవారి జన్మభూమి ఉందో, అలా ఈ భారత్ భగవంతుని జన్మభూమి. తండ్రి వచ్చారని, వారసత్వాన్ని ఇస్తున్నారని పిల్లలైన మీకు తెలుసు. పిల్లలైన మీరు దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. ఎవరికైనా ఇది అర్థం చేయించడం చాలా సహజము. పారలౌకిక తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. పారలౌకిక తండ్రి ఒక్కసారి మాత్రమే వస్తారు. వారి స్మృతి ద్వారా మనం స్వర్గ వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఇది చాలా సహజము. ఇటువంటి విషయాలను మంచి రీతిలో ధారణ చేయండి మరియు అర్థం చేయించండి. దానం చేయండి. పారలౌకిక తండ్రి స్వర్గ రాజ్యాన్ని ఇస్తారు. లక్ష్మి-నారాయణులకు ఇచ్చారు కదా. ఈ సూర్యవంశీ లక్ష్మి-నారాయణులకు తండ్రి ఎవరు? మేము మీకు తెలియజేస్తాము, స్వర్గ స్థాపన చేసే తండ్రి ఇప్పుడు వారికి స్వర్గ రాజ్యాన్ని ఇస్తున్నారు. ఇక ఆశీర్వాదాలను ఏమి చేసుకుంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే భాగ్యపు జ్ఞాన సితారలకు మాత-పిత బాప్ దాదాల నంబరువారు పురుషార్థం అనుసారంగా ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తప్పొప్పులను అర్థం చేసుకొని బుద్ధిబలం ద్వారా మనసు రూపీ తుఫాను వంటి గుర్రాన్ని వశం చేసుకుని మాయాజీతులుగా, జగజ్జీతులుగా అవ్వాలి. ఓడిపోకూడదు.

2. శివుడిని కొడుకుగా చేసుకుని వారి పాలనను చేయాలి అనగా మొదట వారిని మీ వారసునిగా చేసుకోవాలి. వారిపై పూర్తిగా బలిహారమవ్వాలి.

వరదానము:- ఉల్లాస-ఉత్సాహాల ద్వారా విఘ్నాలను సమాప్తం చేసే తండ్రి సమాన సమీప రత్న భవ

పిల్లల హృదయంలో ఏదైతే ఉల్లాస-ఉత్సాహము ఉందో - నేను తండ్రి సమానంగా సమీప రత్నంగా అయ్యి సుపుత్రుడైన బిడ్డను అన్న ఋజువును ఇవ్వాలి - ఈ ఉల్లాస-ఉత్సాహాలు ఎగిరే కళకు ఆధారము. ఈ ఉల్లాసము అనేక రకాలుగా రాబోయే విఘ్నాలను సమాప్తం చేసి సంపన్నంగా తయారయ్యేందుకు సహయోగాన్ని ఇస్తుంది. ఉల్లాస-ఉత్సాహాలతో కూడిన ఈ శుద్ధమైన మరియు దృఢమైన సంకల్పము విజయీగా అవ్వడానికి విశేషమైన శక్తిశాలి శస్త్రంగా అవుతుంది, అందుకే హృదయంలో ఎల్లప్పుడూ ఉల్లాస-ఉత్సాహాలను మరియు ఈ ఎగిరే కళ యొక్క సాధనాన్ని స్థిరంగా ఉంచుకోవాలి.

స్లోగన్:- ఏవిధంగా తపస్వీలు సదా ఆసనంపై కూర్చుంటారో, అలా మీరు ఏకరస అవస్థ అనే ఆసనంపై విరాజమానమై ఉండండి.